విశాలాంధ్ర
ఎంబీ వివరాలు
దిన పత్రిక 16 పైసలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రూ. 4-88	రూ. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	28-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 23 సంచిక 298 | విజయవాడ 25-1-74 శుక్రవారం | 4 పేజీలు 16 పైసలు

204259

జర్నలిస్టు నాయకునిపై దాడి

శ్రీనగర్ జనవరి 24

శ్రీనగర్ యు.ఎన్.ఐ బ్యూరో అనిపతి పర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య జాతీయ సమితి సభ్యుడైన శ్రీ బి అర్ భాస్కర్‌పై ఇద్దరు వ్యక్తులు గత రాత్రి ఇనుప కడ్డీలతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు.

శ్రీ భాస్కర్‌ను ఆస్పత్రిలో చేర్చారు. ప్రమాదం లేదని డాక్టర్లు చెప్పారు.

ఎరువులపంపిణీఅజమాయిషీకిసమితులస్థాయిల్లోకమిటీలు

గవర్నర్ ప్రసంగంపై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సూచన

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి గణనీయంగా కేంద్రం సాయం

హైదరాబాదు, జనవరి 24

ఎరువుల పంపిణీని పర్యవేక్షించేందుకు పంచాయతీ సమితుల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన సభలో ప్రకటించారు.

గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలియచేసే తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ రాష్ట్రంలో ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని, యితర రాష్ట్రాలకన్నా మెరుగుగా వున్నదని, ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో వంద చెక్ పోస్టులను రద్దు చేసినప్పటికీ, రాష్ట్ర సరిహద్దులలో చెకిపోస్టులను దొంగ రవాణాను అరికట్టేందుకు పటిష్టపరచటం చేయటం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో 7 లక్షల టన్నుల నిత్యం వేతరించేందుకు లక్ష్యం పెట్టుకొగా 4 లక్షల టన్నుల ఆహారధాన్యాలను మాత్రమే వేతరించ గలంగిరిందన్నారు దరల పెరుగుదలను అరికట్టేందుకు గట్టిచర్యలు తీసుకోవటం జరుగుతుందని హామీనిచ్చారు

గోధుమల పరిస్థితి అసంతృప్తికరం

రాష్ట్రంలో గోధుమల పరిస్థితి సంతృప్తికరంగాలేదని ముఖ్యమంత్రి అంగీకరించారు. కేంద్ర 30 వేల టన్నులకు బదులుగా చేస్తామని హామీ ఇచ్చి పన్నటికీ 10 వేల టన్నుల గోధుమలు మాత్రమే గత రెండు వారాలలో అందాయన్నారు.

ఆహారకమతి దిగుమతిని అరికట్టాలనే ధృఢ సంకల్పంతో ప్రభుత్వం వున్నదని ప్రకటిస్తూ, యీ దిశగా యిప్పటికే కొన్ని గట్టి చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు.

భూమి శిస్తు వసూలును బాబుదాపేయాలనే పక్షుల డిమాండ్‌ను శ్రీ వెంగళరావు తిరస్కరించారు.

భూమి శిస్తు బకాయిలు రు. 7 కోట్ల మేరకు వున్నాయని అందువల్ల వసూలను విలువుచేయటం సాధ్యం కాదన్నారు.

అయితే పేద ప్రజలను శిస్తువసూలులో బాధింపబడం జరగదన్నారు. అవసరమైన ప్రతిపాదన కడువు వసూయ తక్కలను కొన బాధింపబడం జరుగుతుందన్నారు.

గణనీయంగా కేంద్ర సహాయం

పట్టుపుర్ర పథకాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు, రాష్ట్ర పశ్చాత్తముల వృద్ధికి కేంద్ర సహాయం గణనీయంగా లభించగలదని అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ భవితవ్యం మొత్తం రాష్ట్రప్రజల తోడ్పాటునున్న పట్టుపుర్ర పథకం అమలుపై ఆధారపడి వుంటుందన్నారు

పట్టుపుర్ర పథకం క్రింద ప్రభుత్వం యిప్పటికే కొన్ని తర్కలు తీసుకోవటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రాంతీయ ప్రణాళిక అభివృద్ధిబోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.

హైద్రాబాద్‌లో ఏర్పాటుచేసే కేంద్ర యూనివర్సిటీపై కేంద్ర బృందం త్వరలో నివేదిక సమర్పిస్తుందని, యిందుకు సంబంధించిన బిల్లు పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టటం జరుగుతుందన్నారు

9 వ షెడ్యూలులో భూసంస్కరణలచట్టం

భూసంస్కరణలచట్టానికి వస్తుత సమావేశంలో సవరణలు ప్రవేశపెట్టటం జరుగుతుందన్నారు.

రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో భూసంస్కరణలచట్టాన్ని చేర్చ వలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందన్నారు

ఈ సందర్భంగా కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌కు లేఖలు రాసినట్లు ముఖ్యమంత్రి తెల్పారు.

పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి

పట్టణ ఆస్తులపై గరిష్టపరిమితి విధించటాన్ని ప్రస్తావిస్తూ కేంద్రం ఒకేవిధమయిన కానూనం తీసుకువస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు

ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పరిమితికి మించిన స్థలాలను ఇదివరే చేయ

(మిగతా 2 వ పేజీలో)

బంగ్లా అధ్యక్షుడిగా మహ్మదుల్లా

ఢాకా, జనవరి 24

బంగ్లాదేశ్ పార్లమెంటు స్పీకర్ మహ్మదుల్లా పోటీ లేకుండా దేశాధ్యక్షులుగా ఎన్నికయ్యారని ఎన్నికల కమిషనర్ నేటి మధ్యాహ్నం ప్రకటించారు.

మహ్మదుల్లా బంగ్లాదేశ్‌కు మూడవ అధ్యక్షులు గత డిసెంబరు 24 న అబూ సయీద్ చౌదురీ రాజీనామా చేసినపుడు అయన అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించారు దేశంలోని ఈ అత్యున్నత పదవికి అయన ఒక్కరే అభ్యర్థి అని ఎన్నికల కమిషనర్ ఇద్రిస్ ప్రకటించారు

మహ్మదుల్లా వయసు 53 సంవత్సరాలు. 24 ఏళ్ళక్రితం అవామీలీగ్‌లో చేరారు ముజిబుర్ నాయకత్వాన జరిగిన పట్టాత్ర ఉద్యమంలో పాల్గొన్నందుకు 1966 లో అయనను పాక్ ప్రభుత్వం అరెస్టు చేసింది. బంగ్లా విముక్తిపోరాటం సాగినపుడు అయన జాతీయ అధ్యక్షుడు సజ్జాద్ ఇస్లామ్‌కు రాజకీయ సలహాదారుగా ఉన్నారు స్పీకర్‌గా ఎన్నికైనవున్నారు. బంగ్లా పార్లమెంటు ప్రతినిధివర్గం ప్రప్రథమంగా సోవియట్ యూనియన్ వెళ్లినపుడు మహ్మదుల్లా నాయకత్వం వహించారు.

అతిపెద్ద అణుచోదిత విమానం సోవియట్ పథకం

లండన్, జనవరి 24

ప్రపంచంలోకల్లా అతి పెద్దదయిన అణుచోదిత విమానాన్ని నిర్మించేందుకు సోవియట్ సంస్థలు పనిచేస్తున్నదని జేన్స్ ఫ్లైట్ కంట్రోలర్ బార్డిక్ ప్రకటనలో తెలియచేశారు.

ఈ అణుచోదిత విమానం 1800 మంది ప్రయాణీకులను లేక 180 టన్నుల సరుకును తీసుకు వెళ్ళగలదు.

ఈ విమానాన్ని భూగర్భ పరిశోధనకు, నిర్మాణ సమకూర్పు, ఇన్సులేషన్ తదితర రోగాలతో బాధపడే వారికి కాలిఫోర్నియాలో ఉపయోగించ వచ్చును.

200 మంది ప్రయాణీకులతో 16 వేల కిలోమీటర్లు ప్రయాణం చేసే మరో నిత్య విమానం నిర్మించేందుకు అవసరమయిన డిజైన్లను లెనిన్‌గ్రాడ్‌లో రూపొందించటం జరిగిందని జేన్స్ తెలిపింది. దీర్ఘ ప్రయాణాలకు యీ విమానం సహాయపడుతుంది.

చౌదరి తేజేశ్వర్రావుకు యావజ్జీవ శిక్ష రద్దు హైకోర్టు తీర్పు

హైదరాబాదు, జనవరి 24

వల్లభనేని నాయుడు శ్రీ చౌదరి తేజేశ్వర్రావుకు విధించబడిన యావజ్జీవ శిక్షను నేడు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది.

1969 మే 10 న జేసిన విశాఖపట్నం సెకండ్ అడిషనల్ సెషన్సు జడ్జి యావజ్జీవ శిక్ష విధించారు

శ్రీ తేజేశ్వర్రావుకు హత్య నేరంతో సంబంధం ముప్పట్లు తగిన సాక్ష్యాధారాలు లేవని హైకోర్టు డివిజన్ బెంచి అభిప్రాయపడి, శిక్షను రద్దు చేసింది.

ఈ హత్య నేరంలో మరొక ముద్దాయి శ్రీ నవర బాలేమను క్రింది కోర్టు విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు ధృవీకరించింది. శ్రీ మూడిడి అప్పలనాయుడు అనే మరో ముద్దాయి హైకోర్టుకు అప్పీలు చేసుకోలేదు.

పాకిస్తాన్‌కు ఫ్రాన్స్ జలాంతర్గాములు

పారిస్, జనవరి 24

కొంతకాలం క్రితం జరిగిన రహస్య ఒప్పందం క్రింద పాకిస్తాన్‌కోసం ఫ్రాన్స్ జలాంతర్గాములు కూడా పొందిస్తున్నదని విశ్వసనీయ వర్గాలు తెలిపిన జాబితాను అధికార వర్గాలు అందించాయి.

పాకిస్తాన్ వద్ద యిప్పుడు ఫ్రాన్స్ జలాంతర్గాములు కూడా వున్నాయి.

పాకిస్తాన్ కొనుగు జలాంతర్గాములు ప్రస్తుతం నిర్మించబడుతు లేదని అధికార వర్గాలు తెలిపాయి. అయితే జలాంతర్గాముల సరఫరాచేసే విమానాల అమ్మకంపై ప్రస్తుతం తర్చలు కొనసాగుతున్నట్లు తెలియవచ్చింది.

టిటో ఢిల్లీ రాక

రాష్ట్రపతి, ప్రధాని ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 24

యుగోస్లావియా అధ్యక్షుడు జోసిప్ టిటోకు రాష్ట్రపతి శ్రీ గిరి, ప్రధాని శ్రీమతి గాంధీ నేటి మధ్యాహ్నం యిక్కడి పాలం విమానాశ్రయంలో హృదయపూర్వక స్వాగతం పలికారు

టిటో 5 రోజులపాటు భారత్‌లో పర్యటిస్తారు.

"ప్రపంచశాంతి, స్నేహ, సహకారాన్ని అభివృద్ధి పరచటం సాగిస్తున్న వీరుడిగానే కాక అలీన ప్రపంచ అగ్రనాయకుడిగా అయనకు ఆహ్వానం తెలుపుతున్నామని శ్రీ గిరి అన్నారు శాంతికై పాటు పోరాడుతూ అలీన దేశాల కృషిని రెండింతలు చేసేందుకు పరస్పరం అభిప్రాయాలు తెలుసుకునేందుకు వేచిచూస్తున్నామన్నారు ప్రపంచ వ్యవహారాలలో అతి ముఖ్య పట్టులో టిటో ఇక్కడికి వచ్చారని గిరి చెప్పారు. పొరుగున్న పరిణామాలను పొందడం యూరప్‌లో ప్రారంభం కాగా, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో సంఘర్షణలూ, ఉద్రిక్తతలూ కొనసాగుతున్నాయన్నారు.

అయనను ఉపరాష్ట్రపతి శ్రీ వి వి గిరి కేంద్ర మంత్రివర్గ సభ్యులు కలుసుకున్నారు.

టిటోతోపాటు శ్రీమతి టిటోకూడా వచ్చారు. అనేక తక్షణ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధతో తర్చించ గలమని టిటో ప్రకటించారు. రెండు దేశాలమధ్య తరచుగా సంప్రదింపులు సాగుతున్నప్పటికీ యీసారి కూడా రాజకీయ తర్చించవలసినంత వేగంతో గత ఏడాది పరిణామాలు జరిగాయన్నారు.

కేంద్రం సలహా

న్యూఢిల్లీ, జనవరి 23

రాష్ట్రంలోపల ముఖ్య రాష్ట్రాల వేర్వేరు రవాణాపైగల ఆంక్షలను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాయిచ్చింది.

చిలీలో 80 వేల హత్యలు !

బ.రా.వ, జనవరి 24

చిలీలో 80 వేల మంది ప్రజలు హత్య చేయబడ్డారు. 1 లక్ష 40 వేల మంది నిరుద్యోగులయ్యారు

గత సెప్టెంబర్‌లో సాల్వడార్ యూనిటీ ప్రభుత్వాన్ని కూలదోసిన సైనిక ముఠా పాలనలో జరిగిన పరిణామం ఆ దేశంలో ఉద్యమించి ప్రత్యక్షంగా పరిశీలించిన అంతర్జాతీయ మహిళా సమాఖ్య ప్రతినిధి వర్గం నేడీ విషయం వెల్లడించింది.

వారు జనవరి 9.15 తేదీల్లో చిలీలో పర్యటించారు. జర్నీలలోని మతగురువులు దౌర్జాన్యనపరులు, న్యాయవాదులు, వృత్తుల సంఘాలలో పత్రికలపై సమాచారం ఇచ్చారు. మహిళా ప్రతినిధి పత్రికలవారితో అన్నారు

"కాంగ్రెసు నాయకులకు తిరిగి మంత్రి పదవులు యివ్వబోతు గాని, రామకృష్ణారావుగార్కి ఉద్యోగం యివ్వలేం!"

"ఆయన కాంగ్రెస్‌వాది కాదుమరి".

వేర్పాటుఆందోళనల్లో మృతులకుటుంబాలకు నష్టపరిహారం

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జనవరి 24

1972 ప్రత్యేక తెలంగాణా ఆందోళన, 1973 ప్రత్యేకజిల్లా ఆందోళనల్లో మృతులకుటుంబాలకు రు. 4000 నష్టపరిహారం ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో ప్రకటించారు.

గవర్నర్ ప్రసంగానికి అభినందన తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ అయన ఈ విషయం తెలిపారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళనలో కనీ గుర్తు మరణించారని, ప్రత్యేక ఆంధ్ర ఆందోళనలో 69 మంది మరణించారని చెప్పారు

మరణించిన అమాయకుల కుటుంబాల వల్ల ప్రభుత్వానికి పూర్తి సానుభూతి ఉన్నదని చెప్పారు. రెండు ఆందోళనలలోనూ ఒక్క నాయకుడు కూడా ప్రాణాలు కోల్పోలేదు

ఆందోళన సందర్భంగా అంగవైకల్యత పొందిన వారికి తగిన నష్ట పరిహారం ఇవ్వబడుతుందని చెప్పారు.

పరిహారుల్లో విఫూ

ఢాకా, జనవరి 24

పరిహారుల్లో దొంగ రవాణా నిరోధానికి గట్టి నిమాలు తుండాలన్న విషయమై భారత్-బంగ్లాదేశ్ చర్చలు జరుగుతున్నాయి

రేపటికి బంగ్లాదేశ్ రైఫిల్స్, బ్రిటిష్ సేనను పన్నుల్లో చేరుతుని అధికార వర్గాలు తెలిపాయి.

ప్రభుత్వ హాస్టళ్లలో కొత్తవారికి అవకాశం లేని స్థితి

హైదరాబాద్, జనవరి 24,

ప్రభుత్వ హాస్టళ్లలో కొత్త విద్యార్థులను చేర్చుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డుపడుతున్నాయని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఇటీవల ఆంధ్ర ప్రాంతంలో తన పర్యటన సమయంలో కొత్త విద్యార్థులను చేర్చుకోవాలని కొందరు జిల్లా కలెక్టర్లు సూచించారన్నారు. ఈ విషయాన్ని తిరిగి పరిశీలించగలమన్నారు

ఈ ఏడాది ప్రభుత్వ హాస్టళ్లలో 43 వేల మందికి సౌకర్యం కల్పించాలన్నది లక్ష్యం కాగా 21 వేలమంది మాత్రమే ఉన్నారని పాలనాపరమైన సమస్యలు మంత్రి శ్రీరామమూర్తి అంతకుముందు చెప్పారు.

కేరళ వార్షిక పథకాలిక మొత్తం పెంపుదల

న్యూఢిల్లీ జనవరి 24

కేరళ 1974 75 వార్షిక ప్రణాళికను 75.5 కోట్ల రూపాయలకు ప్రణాళికా సంఘం ఆమోదించింది.

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ప్రణాళికా సంఘంతో జరిపిన చర్చల మీదట మొదట రూపొందించిన 72.5 కోట్ల స్థానే అనుమతి 75.5 కోట్లు రూపాయలుగా చేయబడింది.

శ్రీ అచ్యుతమేనన్ పత్రికలవారితో మాట్లాడుతూ ఐదవ పంచవర్ష ప్రణాళికలో పెట్టుబడి 51000 కోట్ల మంది 53000 కోట్లకు పెరిగినప్పటికీ రాష్ట్ర వార్షిక ప్రణాళికను కూడా పెంచాలని తాను కోరానని అయన చెప్పారు.

ఆవరణలో విద్యార్థులపై బాష్పవాయువు

అహ్మదాబాద్, జనవరి 24

గుజరాత్ యూనివర్సిటీ ఆవరణలో, భవనంలో పోలీసు జులుంపై నిరసించిన విద్యార్థులపై నేడు బాష్పవాయు ప్రయోగం జరిగింది

కొందరు విద్యార్థి నుతోపాటు విద్యార్థుల సమూహాన్ని పోలీసులు లాఠీతో వెనక్కి హాస్టలు లోపలికి తరిమారు. అంతకు ముందు ఆ హాస్టల్లో విద్యార్థుల మద్దతుతో స్థానిక దినపత్రిక మాజీ సంపాదకుడు రమణలాల్ ప్రసంగించారు రాష్ట్ర మంత్రి వర్గంపై తీవ్రమైన ఆపేక్షణలను ఆయన చేశారు. నెలాఖరులోగా మంత్రివర్గం రాజీనామా చేయకపోతే నిరాహారదీక్ష ప్రారంభిస్తానన్నారు.

నేటి ఉదయం యిక్కడ విద్యార్థుల ప్రదర్శన జరిగి మునిసిపల్ రవాణా బస్సులను మళ్ళించడానికి ప్రయత్నించిన విద్యార్థి సమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి జరిపి బాష్పవాయువు ప్రయోగించారు

నేడు నగరంలో ప్రధానమైన రూట్లలో బస్సులను ఉపసంహరించారు. కొన్ని బస్సులు పోలీసు కాపలాతో నడుస్తున్నాయి

విశ్వవిద్యాలయం ఆవరణలో ఇంజనీరింగ్ కళాశాల ఎదుట విద్యార్థి సమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు

మళ్ళించిన బస్సులో మణినగర్ నుంచి వచ్చిన విద్యార్థి సమూహాన్ని చెదరగొట్టడానికి నగర మధ్య భాగంలోని లాల్‌దర్వాజా సమీపాన పోలీసులు లాఠీఛార్జి జరిపారు.

ముందు జాగ్రత్త చర్యగా నేటిరాత్రి 8 గంటల నుంచి 10 గంటల పాటు కర్ఫ్యూ విధించనున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు

ఆందోళన కార్యక్రమాన్ని రూపొందించడానికి నెనేట్ హాలులో కళాశాల విద్యార్థుల సమావేశం జరిగింది విద్యార్థి నాయకులు, ప్రొఫెసర్లు, కొంతమంది పురప్రముఖులు ప్రభుత్వ వ్యతిరేక ప్రసంగాలు చేశారు

నేటిమధ్యాహ్నం వరకు గుజరాత్‌లోని ఇతర ప్రాంతాలలో పరిస్థితి శాంతియుతంగా ఉన్నది బరోడాలోని రావ్‌పురా ప్రాంతం, కైరా జిల్లాలో విస్నూత్రగ్రామం, పాటాన్‌లో చెదురుమదురు ఘటనలు జరిగినాయి

సూరత్ గ్రామంలో గత రాత్రి కొంతమంది ప్రజలు ప్రభుత్వ బస్సులను తగులబెట్టారు ఆహార ధాన్యాల దుకాణాన్ని తగులబెట్టడానికి ప్రయత్నించారని పోలీసులు ఆరోపించారు

జనపత్రా మాజీ సంపాదకుని అరెస్టు

ఆంతరంగిక భద్రతా చట్టంక్రింద జనపత్రా దిన పత్రిక మాజీ సంపాదకులు శ్రీ రమణలాల్ షేర్‌ను నేడు పోలీసులు అరెస్టు చేశారు

గుజరాత్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగించి అయన కాశేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఇంటికి వచ్చిన అనంతరం అరెస్టుచేశారు.

భూపేష్ ఖండన

అహ్మదాబాద్, జనవరి 23

గుజరాత్ ప్రజలపై పోలీసులు జరుపుతున్న పాశవికకాండను భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నేడు ఖండించారు

ధరల పెరుగుదల, అత్యవసర వస్తువుల కొరత, అంతరంగిక భద్రతా చట్టం దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలు జరుపుతున్న పోరాటాన్ని పోలీసులక్రూరంగా అణచివేస్తున్నారని అయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

ప్రభుత్వ తప్పును విధానాలే అహార సంక్షోభానికు ప్రధాన కారణమని అయన చెప్పారు.

విమన్‌భాయ్‌పటేల్ మంత్రివర్గం రాజీనామా యివ్వాలని అయన డిమాండ్ చేశారు

"ఈ ఉద్యమం ప్రజాస్వామ్యయుతం. కేంద్ర హోంమంత్రి దీక్షిత్ చెప్పినట్లుగా జనసంఘ్ ఒక్కటే దీనిని ప్రారంభించలేదు" అని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు

రాష్ట్రంలో రెండు రోజులపాటు పర్యటించడానికి అయన వచ్చారు

ప్రత్యక్ష పరిశీలన చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి చెందిన ఒక ప్రతినిధివర్గం రాష్ట్రంలో పర్యటించాలని అయన చెప్పారు

ముఖ్యమంత్రి ప్రకటన

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలన్న విషయాన్ని ఏ కేంద్రనాయకుడు సమీక్షించడంలేదని న్యూఢిల్లీ నుండి తిరిగి వచ్చిన గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీచిమన్‌భాయ్‌పటేల్ నేడిక్కడ పత్రికలవారితో అన్నారు

ఓటా మంత్రివర్గంలోవున్న ఏడుగురు మంత్రులతోసహా నలుపురు కాంగ్రెస్ శాసన సభ్యులు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు.

"మంత్రివర్గ మార్పులకు సంబంధించి గూడా వారు యెలాంటి సూచనలు చేయలేదు నేనూ చేయలేదు" అని అన్నారు

మద్రాసుకుత్వరలోనేరుగా ట్రంక్ డయలింగ్

విజయవాడ నుండి

విజయవాడ, జనవరి 24

విజయవాడ-మద్రాసుల మధ్య నేరుగా టెలిఫోన్ సౌకర్యం త్వరలో అందుబాటులోకి వస్తుందని ఆంధ్ర సర్కిల్ టెలిగ్రాఫ్ డైరక్టర్ శ్రీ వి. కామేశ్వరరావు నేడిక్కడ ప్రకటించారు

విజయవాడ నికింద్రాబాద్‌లమధ్య నేరుగా ట్రంక్‌కాల్ జేసుకొనే సౌకర్యం త్వరలో లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ సభకు శ్రీ కామేశ్వరరావు అధ్యక్షత వహించారు.

నికింద్రాబాద్‌నుండి కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి అంకినీడులు పాల్గొన్నారు. తర్వాత శ్రీ అంకినీడు ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావుకు ఫోను చేసి బ్రహ్మానందరెడ్డిగారు వచ్చారు కండి ఏం విచారించటానికి వీలు లేదు ఏం కావాలన్నా అయనే యిస్తారు" అని అన్నారు

లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిగింది డి యి. టి శ్రీ కె. శ్రీనివాస మూర్తి స్వాగతం పలికారు

పన్నుల పెంపు లచ్చన్న విమర్శ

విజయవాడ జనవరి 24

ఆహారం, మోటారు వాహనాలు, విద్యుచ్ఛక్తి పెంచుతూ సవరణ బిల్లులను ప్రతిపాదించిన సవరణ బిల్లులను రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గొట్టిపర్తి లచ్చన్న విమర్శించారు

దీనివల్ల పేద, మధ్యతరగతులపై విపరీతమైన భారం పడుతుంది అంతేగాక దేశంలో ప్రతికూల పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు మోటారు వాహనాలపై పన్ను పెంచడం వల్ల ఆహారధాన్యాల ధర కూడా పెరుగుతుందన్నారు విద్యుచ్ఛక్తిని దెబ్బతీస్తుందన్నారు

బొంబాయిలో

20 వేల మంది మహిళల ప్రదర్శన

అధికధరలకు వ్యతిరేకంగా

బొంబాయి, జనవరి 23

అధిక ధరలకు నిరసన తెలుపుతూ 20 వేల మంది మహిళలు దక్షిణ బొంబాయిలోపోలీసు హెడ్‌క్వార్టర్స్ దగ్గర రోడ్డు మీద బైఠాయించి దంతో ట్రాఫిక్ పూర్తిగా ఆగిపోయింది.

సాయంత్రం ఒక గంటకు ఆసియాలో మానవేస్తారనగా మహిళలు దారిద్రాత్మకమైన అజాద్ మైదాన్ నుండి ప్రదర్శన ప్రారంభించారు

ప్రదర్శకులు కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీమతి కోతాపేశపాండే నాయకత్వం వహించారు

ప్రదర్శన ముందు వరుసలో వున్న మహిళల చేతుల్లో దీపుకడ్డులున్నాయి

మహారాష్ట్ర ప్రభుత్వాన్ని శుభ్రపరచడానికి చిహ్నంగా ఈ దీపుకడ్డులను మహిళలు పట్టుకొని పెద్దపెట్టున నినాదాలు ఇస్తూ నడిచారు

గత బుధవారం అధికధరల నిరోధక కమిటీ ఆధ్వర్యాన నవీనాయిలో ముఖ్యమంత్రిని మెమొరాండం చేయడానికై పూనుకొన్న ప్రదర్శనపై పోలీసులు మితిమీరి ప్రవర్తించడాన్ని వ్యతిరేకిస్తూ మరొక మెమొరాండాన్ని పోలీసు కమిషనర్‌కు అందజేశారు

ప్రదర్శకులు ముఖ్యమంత్రి శ్రీ వి. పి నాయక్‌ను రాజీనామా చిత్రించి, దీపుకడ్డ కొడుకుపట్టుగా చేసిన ఒక కార్టూన్‌ను ప్రదర్శనలోనికి తీసుకొని వచ్చారు.

'వి. పి. నాయక్ రాజీనామా చేయాలి' అనే నినాదాలను ప్రదర్శకులు ఇచ్చారు.

కోయంబత్తూరు లోక్‌సభ ఉపఎన్నికలో

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మరుడాచలంమృతి

—గుండెపోటుతో

కోయంబత్తూరు, జనవరి 24

కోయంబత్తూరు లోక్‌సభ ఉపఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసిన శ్రీ యం. మరుడాచలం యీరోజు తెల్లవారుఝామున గుండెపోటువచ్చి మరణించారు.

అయన వయస్సు 41 సంవత్సరాలు భార్య, ముగ్గురు కొడుకులు వున్నారు.

న్యాయవాది అయిన శ్రీ మరుడాచలం కోయంబత్తూరు జిల్లా ఇస్కూల్ కార్యదర్శిగా వున్నారు.

ఫిబ్రవరి 24 న జరిగే ఉపఎన్నికలో శ్రీ మరుడాచలం కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఎంపిక చేయబడ్డారు. ఉపఎన్నిక నామినేషన్లు వేయటం జనవరి 21న ప్రారంభమయినప్పటికీ అయన ఇంతవరకు నామినేషన్ వేయలేదు

ఎన్నికలో పోటీ చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ త్వరలోమరో అభ్యర్థిని ఎన్నిక చేస్తుంది నామినేషన్లను జనవరి 28 న తేదీ లోపల వేయవచ్చును.

రామచంద్రన్ సంతాపం

శ్రీ మరుడాచలం మృతి పట్ల అన్నాడి యం కె నాయకుడు శ్రీ యం జి రామచంద్రన్ సంతాపం ప్రకటించారు

అయన కుటుంబానికి సానుభూతిని తెలియచేశారు

విశాలాంధ్ర

1974 జనవరి 25 శుక్రవారం

ఎరువుల సంపిడీ

ప్రణాళికలో వ్యవసాయిక రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ శాశ్వతంగా ఎరువుల కొరత సమస్యనెదుర్కొంటున్నది. సారవంతమైన భూమి కష్టించి పనిచేసే రైతాంగం వుండీ కూడా ఉత్పత్తి అధికతరం చేసేందుకు ఎరువులు లభించకపోవడం ముఖ్యమైన ప్రతిబంధకంగా మారింది. రాష్ట్రావసరాలకు సరిపోను కేంద్రం నుండి ఎరువుల కోటాను సంపాదించటంలో ప్రభుత్వం నివలమవుతుంది. కాగా అరకొర పరిమాణంలో జి పద్దతి ఎరువులను మూడు రైతాంగానికి సకాలంలో చేయటంలో జరిగే అక్రమాలు, అవ్యవస్థ చెప్పనవసరం లేదు. ఫలితంగా బ్లాక్ మార్కెట్ పెచ్చరిల్లి యిబ్బడి ముబ్బడి రేట్లుపెట్టి రైతాంగం ఎరువులు కొనుక్కోవలసి వస్తోంది.

రసాయనిక ఎరువుల సంపిణీకి సంబంధించి కేంద్రం రూపొందించిన పద్ధతివల్ల కూడా కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అధిక దిగుబడి వంగడాలకు కరి శాతం, మురక రకాలకు 16 శాతం కేటాయింపులేనే యీ పద్ధతివల్ల మెట్టప్రాంతాలు ముఖ్యంగా వాణిజ్య పంటలకు ఇబ్బంది ఏర్పడుతున్నది. అలాగే ఎరువులపంపిణీలో కమీషన్ విధానం ద్వారా అమ్మకాలు అశాస్త్రీయ పద్ధతులూ రైతులకు అనేక లోపాలున్న సమస్యలు ఏర్పడుతున్నవి. ఇవన్నీ పరిశీలించి ఆరోపణలు చేయడానికి ఎవరూ ముందడుగు వేయకపోవడం వల్ల కాదు చేయగలిగేదేమీ లేదని కాదనే భావంలో ఎలా సమస్యనైనా అరికట్ట వచ్చునో ఈ సమస్యను పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నం కావలసిన అవసరం ఉంది. ప్రభుత్వ పక్షాన ఆర్థిక మంత్రి శ్రీ జలగం వెంగళరావు, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె. జి. మరియు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె. విజయ భాస్కర్ రెడ్డి సభ్యులతో సమావేశం కావటం వల్ల ఈ పరిస్థితి సావకాశంగా చర్చించటానికీ, ఇతరులూ వాళ్లూనూ కొనసమస్యల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తుండగా చర్చించవలసిన, ప్రాతిపదికన అభిప్రాయం కేవలం సాంకేతిక నైపుణ్య మంత్రి అవలంబించడం అవసరం.

మన రాష్ట్రానికి ఖరీఫ్‌పంటకు కలుపుతో 8.26 లక్షల టన్నుల ఎరువులు, రాబి పంటకాలంలో 1.88 లక్షల టన్నుల ఎరువులు అవసరం కాగా, కేంద్రం కేవలం 3.18 లక్షల టన్నులు మాత్రమే కేటాయించడం, పూర్తిగా అప్రాధాన్యతలు, ఆహారధాన్యాల ఉత్పత్తిలో ప్రధానపాత్ర వహిస్తూ కృషిచేసే దిగువ చేతనకు గమనీయంగా తోడ్పడుతున్న రాష్ట్రం పట్ల ఇలాంటి వైఖరి అవలంబించడం శోచనీయం.

రాష్ట్ర అవసరాలను పరిగణనలోకి తీసుకుని కేంద్రం నుండి కోటా కేటాయింపులోనూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు కృషిలో పనిచేసిన వారలు పి. రాధాకృష్ణమూర్తి, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ నీలిపుచ్చనయ్య, కాని వాస్తవ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొన్నపుడు ఆయన ప్రకటనలు అసమర్థనీయంగా వుంటున్నవి. అసహజమేమీ లేదు. పెట్టుబడి కొరకక, ఎరువులు దొరకక, పండించిన దానికి సరియైన ప్రతిఫలం దొరకక నష్టపోతున్నప్పుడు, రైతులకు మృత్యుల ప్రకటనలు ఊరట కల్గించవు.

ఎరువుల కొరతను పరిష్కరించేందుకు తగినంతమేరకు కేంద్రం నుండి ఎరువులు రాబట్టటానికి నిర్విరామ కృషి చేయడం రాష్ట్ర ప్రభుత్వం మొదటి కర్తవ్యం. ఆ వచ్చిన ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగేందుకు పరిస్థితులకనుగుణంగా పద్ధతి రూపొందించడం రెండవది. ఆ పద్ధతిని కాస్తులు ప్రతిఘటించకుండా తీసుకొని ఎరువుల పంపిణీ వ్యవస్థను రూపొందించుకున్నట్లు ముఖ్యమంత్రి ఇటీవల పత్రికా సమావేశంలో వెల్లడించారు. ఆ పద్ధతిని కాస్తులు కూడా రైతాంగానికి ఎరువులు సరఫరా రాకపోతే ఏర్పాటుగానే వీటి అటు ధాన్య పోకరులకు కాస్తు యిటు రైతులకు ఎరువులు కల్గజేయు ధరలకు సక్రమంగా సరఫరా అయ్యేటట్లుగా చూచి, ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం చేసి అమలుపరచడంవల్ల పరిస్థితి కొంత మెరుగుపడవచ్చునని అనుకోవడమే కాకుండా అందోళనను కొనసాగించాలి.

రైల్వే ఇనిస్టిట్యూట్ నాటకోత్సవాలు

విజయవాడ, జనవరి 24

రెండవ రోజు (బుధవారం) నాడు విజయవాడ రైల్వే ఇనిస్టిట్యూట్ నాటకోత్సవాలు ప్రారంభమయినవి. ఈ సారి ఎనిమిదవ నాటకాలను పోటీలో అన్నిటికంటే ఎక్కువగా ఎంపికయింది. పోటీలో పాల్గొనబోతున్న ప్రతిజట్టు నాటకాలు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శించబడుతాయి. ఈ నాటకాలు చూడటానికి ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఈ సారి ఎనిమిదవ నాటకోత్సవాలు ఆదివారం ముగుస్తాయి. 21 వ తేదీన శ్రీ ఎస్. ఎ. కృష్ణ కమిటీకార్య అధ్యక్షతన ప్రజాప్రతినిధుల సమావేశం జరుగుతుంది.

కేంద్ర విశ్వవిద్యాలయ నివేదిక ఫిబ్రవరిలో

కేంద్రానికి సమర్పణ

కమిషన్ అధ్యక్షుని వెల్లడి

హైదరాబాదు, జనవరి 24

హైదరాబాదులో నిర్మించ తలపెట్టిన విశ్వవిద్యాలయ నివేదిక కేంద్ర విద్యా మంత్రికి ఫిబ్రవరి 10 వ తేదీకి సమర్పించనున్నట్లు కమిషన్ అధ్యక్షుడు శ్రీ జస్టిస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంటుందని ఆయన తెలిపారు.

ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించి ఇప్పటికే 1000 ఎకరాల భూమి సేకరించినట్లు, ఇందులో 500 ఎకరాలు ఇప్పటికే అభివృద్ధి పరచినట్లు, ఇందులో 200 ఎకరాలు ఇప్పటికే ఆక్రమించినట్లు, ఇందులో 100 ఎకరాలు ఇప్పటికే ఆక్రమించినట్లు, ఇందులో 100 ఎకరాలు ఇప్పటికే ఆక్రమించినట్లు, ఇందులో 100 ఎకరాలు ఇప్పటికే ఆక్రమించినట్లు తెలిపారు.

ప్రభుత్వ విద్యా విధానంపై

మండలి వివరణ

శాసన మండలిలో

హైదరాబాద్, జనవరి 24

1974-75 నాటికి రెండు సంవత్సరాల ఇంటర్ కోర్సు ముగించిన మొదటి బ్యాచ్ విద్యార్థులకు రేపటి నుండి బోర్డు పరీక్షలు జరుగుతాయని పెద్దపల్లి ఎమ్. ఎల్. ఎ. మదన్ కుమార్ అడిగినట్లు ఇ. ఎ. ఎ. మదన్ కుమార్, గ్రామీణులే విద్యార్థులకు రెండు బోర్డుల ద్వారా పెట్టాలనేది ప్రభుత్వ విధానమని నేటి శాసన మండలిలో ఉన్నత విద్యా మంత్రి శ్రీ చెన్నారెడ్డి సమాధానమిచ్చారు.

ఉర్దూ పాలిటెక్నిక్, యం. సి. ఎ. ఎ. ఇ. ఇ. మాత్రం ఆంగ్లంలో కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఈ సంవత్సరంలో ఎక్కడెక్కడ సభ్యులు ప్రశ్నలు వేస్తూ తెలుగు బోధన లేదని, గ్రామీణులే విద్యార్థులకు రెండు బోర్డుల ద్వారా పరీక్షలు పెట్టాలని, ఇంటర్ కోర్సు ప్రారంభించి ఒక సంవత్సరమైనదని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లేవని, పెండింగ్ అంశాలు, కొత్తగా ఇంటర్ కోర్సు ప్రారంభించి ఒక సంవత్సరమైనదని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లేవని, పెండింగ్ అంశాలు,

రాష్ట్ర సమతూకాభివృద్ధికి రు. 2 వేల కోట్ల పెట్టుబడులు

ఐదవ ప్రణాళికలో అవసరమని శాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ఉద్ఘాటన

హైదరాబాద్, జనవరి 23

రాష్ట్రాన్ని సమతూకం, అభివృద్ధి గావించేందుకు కేంద్రప్రభుత్వం పోయిన గతంలో జరిగిన అన్యాయాన్ని పూడ్చి రాష్ట్రాన్ని పారిశ్రామికపరంగా గానీ వేసేందుకు ఐదవ ఎంతవర్షపు ప్రణాళిక పెట్టుబడి కనీసం రూ. 2000 కోట్లయినా ఉండాలని, ఇందుకోసం ప్రభుత్వం తీవ్రమైన పోరాటం కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీవై. వి. కృష్ణారావు నేటి రాయలసీమ తరంగాలను మండలిలో ఉద్ఘాటించారు.

ఉభయ సభలలో గవర్నరు ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానంపై మూడవ రోజు చర్చను అయన ప్రారంభించారు

కొత్త ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రాష్ట్రంలో నెలకొనియున్న ప్రతికూలతలు ప్రభుత్వ విధాన ప్రకటనగా గవర్నర్ ప్రసంగంలో చేర్చనకపోవడం ఆశ్చర్యంగా వుంది. రాష్ట్రాలు పెరిగిపోతున్న ధరల సమస్యను ప్రస్తావించలేదు. ధాన్యాగారానికి (వక్కనే ఉన్న ఓడియాదేశ్ మూవర్ బజార్‌లో అక్కుకు కిలో ఒంటికిరు 1.75కి అమ్ముతుంటే ఇక్కడ అహింసంగ మార్కెట్‌లో దరతలెలా ఉంటాయో వేరే చెప్పనవసరం లేదు. ధరల తగ్గించుకు చిత్తశుద్ధి గా

చేతులు కాలిన తర్వాత....

రసాయనిక ఎరువులు కనిపెడుకుండా పోయాయి కాని బాక్ మార్కెట్ లో యూరియా అస్తారు 240,ఎమ్మోనియా 240 వరకు ఎగబడుకొంటే మన ప్రభుత్వానికి ఎప్పుడూ చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవడం అంటాలు వచ్చిన పిమ్మటనే వక్రమంగా ఎంపిక చేయడం చేతగాక ప్రయివేట్ వ్యాపారులపై ఆధారపడి రైతాంగాన్ని అష్టకష్టాలు పెడుతున్నారు. రైతాంగంలో అసంతృప్తి పుండుకట్టకుండా బయట పడుతూంది. రైతులు ఎంత ప్రాతిపదికపై ఎరువులను సరఫరా చేయాలి, గోదాం స్థాయి నుండి పై వరకూ ప్రకటనను ఎన్నాటు చేయాలి.

మూడు సంవత్సరాల దుర్భిక్ష పరిస్థితుల అనంతరం ఈ ఏడు ఏదో కొద్దిగా పండితే ఇదే అదనుగా రెవెన్యూ, విద్యుచ్ఛక్తి శాఖ తమ ఖజానాలకు, పిమిటులు—అన్నీ ఒక్కసారి జనాయిలా పిమ్మళ్ళకు ఎగబడ్డాయి పిలువుపై రుసుము అప్పుచేస్తున్నారు డిమాండ్ నోటీసులగాని, అప్రనోటీసులగాని లేకుండా జరుగుతున్న, ఈ దారుణాన్ని అప్పుచేయాలి

రైతాంగానికి మార్కెటింగ్ సౌకర్యాలు కలిగించాలి

కృష్ణాజిలాలకు సమతూకంగా వినియోగించడంపై రాష్ట్రప్రభుత్వం ఒక సమగ్ర పథకాన్ని తయారుచేయాలి. తుంగభద్ర కోసం పరవమైన ధరకు కాలాలని ఆంధ్రోశన జరిపినందుకు మా పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఉపసంహరించాలి.

మంది ఎక్కువైతే మజ్జిగ పల్చన

విద్యుచ్ఛక్తి బోర్డువారు ట్రాన్స్‌ఫార్మర్ శక్తి చూడకుండా కనెక్షన్లు ఇవ్వడం మూలంగా, మందిఎక్కువైతే మజ్జిగ పల్చన అన్నట్లు లోవోల్టేజ్‌వచ్చి మోటార్లు కాలిపోతున్నాయి బాలరిపేరీ అధ్యక్షప్రభుత్వం తరలించాలి.

1972-73 లో వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేకపోయారు. మరో ప్రక్క బాకులోటేసిన పేరుతో కనీస గ్యారంటీ వసూలుచేస్తున్నారు. ఇది రైతులు గోడుమీద చెరుకు పిప్పుకొట్టినట్టు

అందుగొందితనం తాలూకా ప్రమేయం క్రింద పిమ్మటి వ్యాపారులంతా దీన్ని నిత్యకృత్యంగా అనుసరిస్తూ ఉన్నారు. ఇదంతా ఎవరి పాపం? ఇదంతా ఎవరి పాపం? ఇదంతా ఎవరి పాపం? ఇదంతా ఎవరి పాపం?

సమతూకాన్ని పరిరక్షించకపోతే విరాళ నిస్సహాయకు లోనయిన యువకులు ముక్తకంగా అశాంతి పరోదక శక్తుల ఎత్తులకు వాచికపడుతారు

రాయలసీమ రాజధాని, శ్రీ గుంటూరు ధానయ్య, అమలకుమారి, శ్రీ కొత్తయ్య శ్రీ సింగరాజు రామకృష్ణయ్యలు కూడా ఉపన్యసించారు

ఆనమండలి రేపటికి వాయిదా పడింది



జనవరి 21 న రాష్ట్రపతిగా ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ నూతన కోవిమట్ రాయబారి మార్కోస్

సరిహద్దు సమస్యను పెద్దది చేయరాదు

దేవరాజ్ ఉర్స్

బంగుబోయి, జనవరి 23

దేశం తీవ్ర అహార పరిస్థితి నెదుర్కొంటున్న "ఈ దశలో సరిహద్దు సమస్యను పెద్దది చేయరాదన్న" కేంద్ర హోం మంత్రి శ్రీ దీక్షతో ఏకీభవించానని ముఖ్యమంత్రి శ్రీ అర్స్ నేడిక్కడ పత్రికలవారితో అన్నారు

ఢిల్లీ నుండి అయన తిరిగివచ్చారు "ప్రస్తుత పరిస్థితి కొనసాగితే తర్జనభర్జన సమస్య ఉండబోదన" హోంమంత్రితో జరిగిన గంటన్నర చర్చల్లో తెలిపానన్నారు మహారాష్ట్ర ముఖ్యమంత్రిని ఎప్పుడు కలుసుకుంటారని ప్రశ్నించగా "నాకు తెలియు" దన్నారు

సరిహద్దు సమస్యవల్ల మీ వైఖరి చూసి ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితి కొనసాగించడానికి మీ అంగీకారం చూసి వీరేంద్రపాటిల్, రామకృష్ణ వంటి సిండికేట్ నాయకులు ఆందోళన పడుతున్నారని విలేకరులు అనగా 'వారంతా ఉల్లాగా వుండాలి" అని ఉర్స్ అన్నారు.

దక్షిణ ఢిల్లీలో బాష్పవాయువు ప్రయోగం

న్యూఢిల్లీ, జనవరి 23

దక్షిణ ఢిల్లీలోని ఓఖ్లా పారిశ్రామిక ప్రాంతంలో నేడు కార్మికులు, విద్యార్థులు హింసాయుత పర్యవసానం పెరుగుతుంటే పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు

అక్కడి ఎంపికచేసిన బృందంతో కొంత మంది పోలీసులతోపాటు 21 మంది వ్యక్తులు గాయపడ్డట్లు పోలీసువర్గాలు తెలిపాయి

6 గురు విద్యార్థులతోపాటు 11 మంది వ్యక్తులను కస్టడీలోకి తీసుకొన్నారు.

అమెరికాపై మూనె ఆంక్షల తొలగింపు

హెన్రీ కిసింగర్ ఆశాభావం

వాషింగ్టన్, జనవరి 23

సూయజ్ కాలువవెంట ఈజిప్టు - ఇజ్రాయిల్ సైన్యాల ఉపసంహరణ పూర్తికాక ముందే అరబ్ మూనెఆంక్షలు తొలగించబడతాయని అమెరికా భావిస్తున్నదని విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ నిన్న ఇక్కడ చెప్పారు.

సరిహద్దుకమయిన వ్యవధిలో అంక్షలు తొలగించ వద్దనుకో అది తీవ్ర అక్షేపణీయ మయినది కాగలదని, ఈ పరిణామాన్ని సంప్రదించిన అరబ్ దేశాలకు అమెరికా మనస్సులో తీవ్ర అసమాధానం కలిగిస్తుందని పత్రికాగోష్ఠిలో కిసింగర్ అన్నారు.

సరిహద్దుకమయిన వ్యవధి అంటే సైన్యాల ఉపసంహరణ పూర్తికాకముందే నని విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

సైన్యాల ఉపసంహరణ శుక్రవారం మండి ప్రారంభమవుతుంది.

ఈజిప్టు-ఇజ్రాయిల్ ఒప్పందానికి అమెరికా ఎలువంటి హామీలయివ్వలేదనన్నారు

అయితే సైన్యాల ఉపసంహరణ పథకం అమలు పరచబడితే అమెరికా తోడ్పాటుచేసు తుందుందని ఇటీవల చరిత్రయజమానులేవిందని కిసింగర్ చెప్పారు. ఒప్పందాన్ని ఎవరు ఉల్లంఘించినా అన్నదానిపై చేయుటకే నిర్ణయంపై అమెరికా అనుసరించేవిధానం వుంటుందని అన్నాడు.

పారాపెట్ దీవుల సమస్య

పారాపెట్ దీవుల సమస్య స్వాధీనం చేసుకోవటంలో చైనా హింసాయుత తర్జనకు తలవడటంపట్ల హెన్రీ కిసింగర్ విచారం వ్యక్తంచేశారు.

జబల్‌పూర్‌లో విద్యార్థులపై బాష్పవాయువు

జబల్‌పూర్, జనవరి 23

పోలీసులపై రాళ్ళు రువ్వారని నెపంతో నేడిక్కడ విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగించబడింది

హయ్యర్ సెకండరీ స్కూలు టీచర్లు జరుపుతున్న నిరాహారదీక్ష శిబిరం ముందు విద్యార్థులు ఊరేగింపుగా తిరిగి వస్తున్న సందర్భంలో ఈ సంఘటన జరిగింది.

విద్యార్థులు ఒక పోస్టాఫీసుకు నిప్పుపెట్టడానికి ప్రయత్నించారని, వారిని చెదరగొట్టడం జరిగిందని పోలీసు అధికారులు తెలిపారు

నగరంలో కర్ఫ్యూ విధింపబడింది.

సభలు-సమావేశాలు

పీ. శాలూరి కమ్యూనిస్టుపార్టీ పక్షాల, ఆధ్వర్యంలో సమావేశం ఈ నెల 27 సాయంత్రం చల్లపల్లి వద్ద జరగనుంది.

* * *

"గమ్యస్థాన ఎత్తిక" ఆవిష్కరణ ఈ నెల 26 న హైదరాబాదులోని ఆర్కాలజీ దర్శకాలలో ఉదయం 11 గంటలకు జరుగుతుంది ఈ సభలో శ్రీ యు తులసీ లక్ష్మణరావు ఇబ్రహీంఖలీఫ్ సాహెబ్ డాక్టర్ గాజాబహదూర్ గౌడ్, టి. అంజయ్యలు పాల్గొంటారు

నిక్సన్ రాజీనామా అనివార్యం?

మాజీ మంత్రి జోస్యం

న్యూయార్క్, జనవరి 24

వాటర్‌గేట్ గొడవలతో అమెరికా అధ్యక్షులు నిక్సన్ పదవినుండి వైదొలగక తప్పదని మాజీ మంత్రి ఒకరు చెప్పారు.

అర్థశాస్త్ర సహాయ మంత్రి పదవికి గత శుక్రవారం రాజీనామాచేసిన ఎస్వర్త్ మోర్గన్, వాల్‌స్ట్రీట్ జర్నల్ కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వాటర్ గేట్‌కు సంబంధించిన ఇటీవల వచ్చిన పరిణామాలు, రాయల్ ఎరణమాలు అధ్యక్షుడిని బయటకు నెట్టివేస్తాయన్నారు

వాటర్‌గేట్ టేపులను తుడిచివేయటాన్ని ఆయన ప్రస్తావించారు ఈ రోజు కొద్ది ముందు ప్రాసంభమయ్యే విచారణలో ఇగిల్ గ్రాడ్ యిచ్చే సాక్ష్యాన్ని కూడా ప్రస్తావించారు. గ్రాడ్ మొత్తం వాస్తవాలను బయట పెట్టవచ్చునని మోర్గన్ అన్నాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ పాంఘిక సంక్షేమ డైరెక్టరు కార్యాలయం - హైదరాబాదు.

భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము

పోస్ట్ - మెట్రిక్ స్కాలర్ షిప్‌లు — 1973-74 నుండి

అధికారాల వికేంద్రీకరణ

అర్హులైన విద్యార్థులకు విద్యార్థులకు భారత ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు మరియు జాబితాలోని వెనుకబడ్డ తరగతులవారికి, హరిజన క్రైస్తవులకు అర్థికంగా వెనుకబడిన తరగతులవారికి రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్ షిప్‌లు రెసిడెన్షియల్ స్కాలర్ షిప్‌లు, నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్‌లు రెండూను) కుంజరుచేసే అధికారము 1973-74 విద్యా సంవత్సరంనుండి ఆ యా జిల్లాలోని కలెక్టర్లకు వుంటుంది

ప్రస్తుత సంవత్సరానికి మాత్రమే పోస్టు-మెట్రిక్ స్కాలర్ షిప్‌లను (భారత ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు రెండికి సంబంధించినవి) పాంఘిక సంక్షేమ డైరెక్టరు, హైదరాబాదువారు రివ్యూవర్స్‌నూ, రివ్యూఅధికారులను కొనసాగిస్తారు

రాష్ట్రం బయట అధ్యయనం చేస్తున్న విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను (కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వము రెండికి సంబంధించినవి) పాంఘిక సంక్షేమ డైరెక్టరు కొనసాగిస్తారు.

(సం.) కె. పురుషోత్తంవాయుడు,
పాంఘిక సంక్షేమ డైరెక్టరు.

ఆంధ్రప్రదేశ్ - అటవీశాఖ

చిత్తూరుజిల్లా తూర్పు అటవీ విభాగము

వేలము నోటీసు

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమేమనగా, చిత్తూరుజిల్లా తూర్పు అటవీ విభాగమునకు చెందిన 1974-75 పరవత్సరపు పంట చెట్లు (కర్రపెట్ట) కూపులు 11-2-1974 వ తేదీన ఉదయం 11 గంటలకు, చిత్తూరుజిల్లా తూర్పు అటవీ శాఖాధికారి, చిత్తూరుజిల్లా తూర్పు విభాగపు అటవీ శాఖాధికారి కార్యాలయములో బహిరంగముగా వేలము చేయబడును.

పై వేలములో పాల్గొనదలచినవారు పదరు వేలము నోటీసులు చిత్తూరుజిల్లా తూర్పు విభాగపు అటవీ శాఖాధికారి కార్యాలయము నుండిగాని ఈ విభాగమునకు చెందిన చిత్తూరు, తిరుపతి రాజంపేట, శ్రీకాళహస్తి, పుత్తూరు మరియు కార్వేటి నగరం రేంజి కార్యాలయములనుండి, స్వయముగానాని లేక పోస్టుద్వారాగాని పొందవచ్చును.

(సం) డి. యస్. గంగాధేశ్వర్,
జిల్లా అటవీ శాఖాధికారి,
చిత్తూరు తూర్పు విభాగము,
చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పాడి అభివృద్ధిశాఖ

కర్నూలు డైయిరీ, కర్నూలు

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైయిరీ కర్నూలు పేరేయగారిచే పైదుకూరు నుండి కర్నూలుకు పాలు లారీల ద్వారా రవాణాచేయుటకు '30—1—74 సాయంత్రము 5 గంటల వరకు టెండర్లు వేసిన టెండర్లు కోరడమైనది

పని వివరములు	లారీ తిరగవలసిన దూరము	డిపాజిట్టు కట్టవలసిన మొత్తం
పైదుకూరు పాల కేంద్రం నుండి కర్నూలు పాల కేంద్రమునకు కర్నూలుకు తీసుకుని వచ్చుటకు, తిరిగి బాలీ కాయలను తీసుకొని పోవుటకు.	రాబడి 380 కి మీ రోజుకు రాను పోను దూరము	రు. 1,000/- (వెయ్యి రూపాయలు)

2) టెండర్లు 30-1-74 సాయంత్రం 5-30 గంటలకు టెండరుదారులు లేక వారి తరపున వచ్చిన వారి సమక్షమున తెరువబడును.

3) టెండరులోటు ప్రతియొక్క కి. మీటరుకు ఎంత కొసలయినో తెలుపవలెను

4) టెండరుదారులు రు. 1000 (అక్షరాల వెయ్యిరూపాయలు) డిపాజిట్టు క్రింద జమకట్టి ఆ సదరు చలానను టెండరు పారమునకు జత చేసి సమర్పించవలెను.

5) టెండరుదారులు అప్పటి పర్టిఫికెట్టు, ఆదాయపు పన్ను రశీదు - అను పర్టిఫికెట్టు టెండరు నారమునకు జతచేయవలెను

6) టెండరుదారుని యొక్క సమర్థత తేలినంతటి కంట్రాక్టు కాలము ఒక సంవత్సరం మాత్రమే

7) ఆమోదింపబడిన టెండరుదారు ప్రభుత్వం యిచ్చు మొత్తంలో 10% సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలెను.

టెండరు పారములు మరియు టెండరు నిబంధనలు వివరములు క్రింద చూపబడిన అధికారిగారి కార్యాలయములోనికి 31-1-74 మంగళ అనగా ఎదిచేయు వేళలో (ఆదివారము, యితర ప్రభుత్వ సెలవులు తప్ప) పొందవచ్చును.

(సం.) డా॥ వి. రాజగోపాలరాజు
పశు వైద్యుడు,
ప్రభుత్వ డైయిరీ,
ఎ. క్యాంపు, కర్నూలు.

ఇజ్రాయిల్ సైన్యాల ఉపసంహరణ ప్రారంభం

కైరో, జనవరి 23

సూయజ్ కాలువ ఎగువ తీరం మండి ఇజ్రాయిల్ సైన్యాల ఉపసంహరణ నేడు ప్రారంభమైందని ఇజ్రాయిల్ వర్గాలు నేడిక్కడ తెలియచేశాయి

టాంకులను ఇతర యుద్ధసామగ్రినంతా ఇజ్రాయిల్ ఉపసంహరిస్తున్నది. ఉపసంహరణ కార్యక్రమంలో ట్రక్కులు, హెలికాప్టర్లు పెద్దఎత్తున పాల్గొంటున్నాయని తెలిపాయి.

సూయజ్ రంగంలో వుంతబడిన 7 అక్షల 50 వేల మందు పాతరలను తొలగించే కార్యక్రమాన్ని ఇజ్రాయిల్ సైనికులు ప్రారంభించారని తెలిపాయి

కైరో, సూయజ్ రోడ్డును ఈజిప్టు దాహవారా రాకపోకలకు తెరవడం జరిగింది అక్టోబరు యుద్ధంనాటి నుండి ఈ రోడ్డును తెరవడం ఇదే ప్రథమం. 300 మంది గాయపడిన యుద్ధ కైదీలను తీసుకొని ఈజిప్టు అంబులెన్సులు ఈ రోడ్డుగుండా కైరోకు వెళ్ళాయని ఈ వర్గాలు తెలిపాయి.

సైన్యాల ఉపసంహరణపై ఈజిప్టు ఇజ్రాయిల్‌లు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం శుక్రవారంనాడు భారతీయ కాలమానం ప్రకారం 10 30 గంటలకు సైన్యాల ఉపసంహరణ ప్రారంభంకావలసివుంది. మధ్య ఇదివ తేదీలోగా సైన్యాల ఉపసంహరణ పూర్తి చేయవలసివుంది

సిరియా సంసిద్ధత

రాబాట్, జనవరి 23

సిరియా రంగంలో సైన్యాల ఉపసంహరణపై ఇజ్రాయిల్‌తో ఒప్పందానికి సిరియా సిద్ధంగా వుందని ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ నేడిక్కడ తెలిపారు

వచ్చేవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాదత్ పై విధంగా తెలిపారు

అంతకుముందు ఆయన సిరియా కోరికలతో చర్చలు జరిపారు

కేంద్రోద్యోగుల సంఘాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 22

మూడవ వేతన సంఘం నివేదికలో అనిశ్చితంగావున్న సమస్యలను జనవరి 24 న జరుగనున్న సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం జాతీయమండలి సమావేశంలో చర్చించి వలసిందిగా కేంద్రప్రభుత్వోద్యోగులకు చెందిన మూడు ప్రధాన సంఘాలు నేడు కేంద్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా కేంద్ర ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశాయి

వేతనసంఘ సిఫారసులు ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తిని కలిగించాయని, వేతన పంపు సిఫారసులు అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనంగాని, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులతో సమానంగా వేతనాలు పొందడంగాలేవని ఈ సంఘాలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి

ఈ ప్రకటనపై అఖిలభారత రక్షణ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్ యం జోషీ, కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ యస్ మధు సూదన్, వివిధవర్గాల ఉద్యోగుల జాతీయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఓ. పి. గుప్తా ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

బోనస్ కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 2

రైల్వే కార్మికులం బోనస్ చెల్లింపు సమస్యపై ప్రధాని వెంటనే జోక్యంచేసుకుని ఏప్రిల్‌లో దసరాపండగ జరుగనున్నందున సమస్య పరిష్కరించడానికి ప్రయత్నించాలని ఇండియన్ రైల్వేమెన్ సర్వీసెస్ ఫెడరేషన్ కార్యవర్గం నేడిక్కడ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

గత మూడు రోజులుగా జరుగుతున్న కార్యవర్గ సమావేశం నేటితో ముగిసింది. ఏప్రిల్‌లో సమ్మె నోటీసు విరమించడానికి కార్యవర్గం నేటి సమావేశంలో కార్యాచరణ కమిటీని నియమించింది.

A WINDOW ON THE SOVIET UNION

MOSCOW NEWS
Weekly News magazine
1 Y 6.00 | 2-Y 9.00 | 3-Y 12.00

SOVIET UNION
Illustrated Monthly
Year 8.00 | 2 Y 12.00 | 3 Y 15.00

SOVIET WOMAN
Monthly Magazine
1 Y 6.00 | 2-Year 9.00 | 3-Year 12.00

Sputnik
Monthly Digest
1 Y 30.00 | 2 Y 45.00 | 3 Y 60.00

Culture and LIFE
Cultural Monthly
1 Year 8.00 | 2 Y 12.00 | 3 Year 16.00

Soviet Film
Screen Monthly
1 Y 8.00 | 2 Year 12.00 | 3-Y 16.00

SOVIET LITERATURE
Literary Monthly
1 Year 8.00 | 2 Year 12.00 | 3-Year 16.00

New TIMES
Political Weekly
Y 6.00 | 2 Year 9.00 | 3-Year 12.00

FOREIGN TRADE
Monthly Trade Journal
1 Year 90.00 | 2-Year 165.00 | 3 Year 225.00

INTERNATIONAL AFFAIRS
Foreign Affairs Monthly
1 Year 8.00 | 2 Year 12.00 | 3-Year 16.00

TRAVEL TO THE USSR
Tourism Bi monthly
1 Year 12.00 | 2-Year 18.00 | 3-Year 24.00

SPORT in the USSR
Sports Monthly
1 Year 4.00 | 2 Year 6.00 | 3-Y 8.00

SOCIAL SCIENCES
QUARTERLY JOURNAL
1 Y 36.00 | 2 Y 54.00 | 3-Y 72.00

UKRAINE
Illustrated Monthly
1 Year 4.00 | 2-Year 6.00 | 3-Year 8.00

NEWS FROM UKRAINE
Illustrated Monthly
1-Year 5.00 | 2-Year 8.00 | 3-Year 10.00

SOVIET MILITARY REVIEW
Illustrated Monthly
1-Year 15.00 | 2-Year 22.00 | 3-Year 30.00

THE 20TH CENTURY AND WORLD PEACE
Monthly
1-Year 4.00 | 2-Year 6.00 | 3-Year 8.00

GIFT 12-sheet multi-coloured Calendar for 1974 ONLY. Calendars limited, subscribe early to avoid disappointment.

FOR NON-RECEIPT OF MAGAZINES OR ANY DISCREPANCY OR CHANGE OF ADDRESS WRITE TO THE AGENCY CONCERNED

SUBSCRIBE WITH

To Subscribers of Periodicals Published from the Soviet Union.

Newspapers and magazines in English and Indian Languages published from the Soviet Union and listed in this section only are supplied on subscription basis directly from the Soviet Union to the subscribers by post (supplier: V/O Mezhdunarodnaya Kniga, Moscow, G-200, USSR).

V/O Mezhdunarodnaya Kniga, Moscow, has agreements with 15 agencies in India for enrolling subscribers. Their names and addresses appear in the following list. These 15 agencies collect subscriptions in India either directly or through their own agents.

A 12-sheet multi-coloured calendar only is offered to all subscribers as free gift by the publishers of the magazines given thtough the agencies and their agents and only for subscriptions enrolled during the subscription campaign period, namely, from October 1 to March 31. No other gifts are offered by the publishers of the magazines or by the suppliers V/O Mezhdunarodnaya kniga.

All enquiries, complaints about inaccurate address, change of address or non-receipt of magazines, etc., should be addressed to the agency concerned or their agent to whom the subscription amount has been paid.

No such enquiries, complaints, etc., should be addressed either to V/O Mezhdunarodnaya Kniga, Moscow, or to the Embassy of the USSR in India or to the Trade Representation of the USSR in India.

AGENCIES:

People's Publishing House (P) Ltd, Rani Jhansi Road, New Delhi-55
Peoples Literary Centre, 9895 Nawabganj, Delhi
Vijay Stores Station Road, Anand., Ahmedabad
Bombay
The above two agencies are sole distributors for Maharashtra & Gujrat)
Manisha Granthalaya (P) Ltd, 4/3-B, Bankim Chatterjee Street, Calcutta-12
Bingsha Shatabdi, 22/A, Arabindo Sarani, Calcutta-5.
Prabhath Book House, Vanchiyoor, Trivandrum
Ernakulam; Alleppey Calicut: Cannanore: Udyogamandalam; Quilon.
Navakarnataka Publications P Ltd, Kempgowda Circle, Bangalore-9.
Nabaluga Granthalaya, Bairakabati Road, Cuttack
Magazine Centre, F-82, First Floor, Gaffar Market, Karolbagh, New Delhi-5.
PPH Book Stall, 190-B, Khetwadi Main Road, Bombay-4.
National Book Agency (P) Ltd, 12 Cankim Chatterjee Street, Calcutta-12.
New Century Book House (P) Ltd, 6/30 Mount Road, Madras; Madurai; Coimbatore; Tiruchirapally; Thanjaur.
Visalaandhra Publishing House, Eluru Road, Vijayawada-2. Hyderabad.
People's Book House, Opp. Patna College, Patna Ranchi.
Magazine Centre, No. 7, S. Vitoba Market, Behind Khaleel Bldg, Chickpet, Bangalore-2A.

IMPORTANT NOTICE

Subscription for two years for the periodicals mentioned above will not be accepted during the subscription campaign period of 1973-74

శ్రామికజన అభిమాని, మేధావి
శ్రీపాద లక్ష్మీనర్సింహం తృతీయవర్ధంతి

ఏలూరు, జనవరి 24

తంతితపాలా, ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘ నాయకులు, న్యాయవాది అధ్యాపకుడు, మేధావి శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం తృతీయ వర్ధంతి సందర్భంలో తంతి తపాలా ఉద్యోగులు రాష్ట్ర మంతటా కార్యక్రమాలు సభలు సమావేశాలు జరుపాలని అఖిల భారత ఇంజనీరింగ్ మూడవ తరగతి ఉద్యోగుల సంఘం ఏలూరు డివిజన్ బ్రాంచి కార్యవర్గ శ్రీ జి వి సుబ్బారావు ఒక ప్రకటన చేశారు

ప్రకటన ఈ విధంగా ఉంది

శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం 1971 జనవరి 24 వ తేదీ కీర్తిశేషులయ్యారు ఈయన తంతి తపాలా ఉద్యోగులసంఘంతో 1946 నుండి సన్నిహిత సంబంధం గలవారు అనాటినుండి తంతి తపాలాశాఖ ఉద్యోగుల వివిధ యూనియన్లలోని సభ్యులపని నిర్వహించారు

ఆయన తంతి తపాలా ఉద్యోగులకు కార్మిక బ్యాంకింగ్ వ్యవస్థలోని ఉద్యోగులకు, వారి సంఘాలకు శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం చేసిన సేవ చిరస్మరణీయం వీరు 1960 లో బ్యాంకింగ్ పరిశ్రమలోని ఉద్యోగుల పని పరిస్థితులు జీత భత్యాలగురించి విచారించటానికి శ్రీ దేశాయి అధ్యక్షతన నియమించబడిన ట్రిబ్యునల్ ముందు తన అపార మేధా సంపత్తితో ఉద్యోగుల తరపున వాదించారు ఆయన కన్ను మూసే వరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆంధ్ర రాష్ట్ర విభాగానికి అధ్యక్షులు

తంతి తపాలా శాఖలోని వివిధ కాడర్లలో పనిచేయుచున్న ఉద్యోగుల సమస్యలను అవగాహనచేసికొని వాటి పరిష్కారాన్వేషణ చేసేవారు. 1968 లో తంతితపాలా శాఖలోని యు డి ఉద్యోగుల సమస్యలను పరిశీలించుటకు నియమించబడిన రాజన్ కమిటీముందు ఆనాటి అఖిలభారత తంతి తపాలా ఉద్యోగుల సమాఖ్య (N F P T E)ఉన్నత కార్యదర్శి దాదా ఘోష్‌తోపాటు యు డి సమస్యలను నివేదించారు.

1961 నుండి కేంద్ర ప్రభుత్వం దేశంలోని వివిధ కార్మికులకు బోనస్ చెల్లించు సమస్యపై ఇన్వెస్టిగేషన్ అన్యాయమను, కార్మికుల యజమానుల ప్రతినిధులతో ఒక కమిషన్ నియమించింది. దురదృష్టవశాత్తు ఆ కమిషన్ విచారణాపరిధినుండి కేంద్ర ప్రభుత్వశాఖలను ప్రభుత్వశాఖలచే నడుపబడుతున్న పరిశ్రమలను తప్పించారు

వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ నుండి, తంతి తపాలాశాఖ మరియు లాభము పొందుతున్నప్పటికి ఈ గత సంవత్సరం తంతి తపాలాశాఖ లాభం 48 కోట్లు) ఆ శాఖలో పనిచేయు కార్మికులు బోనస్‌కు అర్హులుకారని ఆ సమస్యను విచారించటానికిగూడా తిరస్కరించింది. అట్టిపని యందు ప్రభుత్వపు వైఖరిని ఖండిస్తూ (కేంద్ర ప్రభుత్వోద్యోగులకంటే బోనస్ వర్తింప జేయాలని ముఖ్యంగా రైల్వే తంతితపాలా శాఖలో పెండింగ్ బోనస్ అమలుజరపాలని శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం ఒక వివేదికను రూపొందించారు. దాని ఆధారంగా 1962లో రాజమండ్రిలో జరిగిన ఆంధ్రరాష్ట్ర పోస్టు గ్రామీణ ఇంజనీరింగ్ శిక్షణంగల ఉద్యోగుల యూనియన్, మరియు సోస్టల్ క్లాస్ ఉద్యోగుల యూనియన్ సంయుక్త సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు ఆ తరువాత వాగపూరులో జరిగిన జాతీయ తంతి తపాలా ఉద్యోగుల సమాఖ్య కౌన్సిల్‌లోకూడ బోనస్ తీర్మానాన్ని ప్రతిపాదించారు ఈ నాటి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కూడ బోనస్ చెల్లించాలా అన్న సమస్య ఎదురైనందటానికి ప్రభుత్వం ఒప్పుకుని బోనస్ రివ్యూ కమిటీని వేసింది ఈ కమిటీ నివేదికను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలుస్తోంది.

1968 కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె తర్వాత ప్రభుత్వం 1974 నాటి ఒప్పందం తరగతోడి గుర్తింపును ఉపసంహరించింది అమ్మకు శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం సారథ్యంలో అఖిలభారత పెడ్రాగ్ యూనియన్ మూడవతరగతి ఉద్యోగులసంఘం ఆంధ్రరాష్ట్ర విభాగం, ఆంధ్రా హైకోర్టులో రిట్ దాఖలు చేసి గెలిచింది

దాని ఫలితంగా ప్రభుత్వం జాతీయ తంతి తపాలా ఉద్యోగుల సమాఖ్యకు అనుబంధ యూనియన్లకు గుర్తింపు పునరుద్ధరించింది. ఈ నాడు కాడర్ యూనియన్లు స్థాపించుట అనగా కార్మికవర్గాన్ని 20 సంవత్సరములు వెనుకకు జరిపినట్లవుతుంది వాస్తవాన్ని గుర్తించి గత 20 సంవత్సరాలుగా అఖిలభారత పెడ్రాగ్ ఇంజనీరింగు మూడవ తరగతి ఉద్యోగుల యూనియన్ సమ్మెకొరకుపాటుపడినవిశేషాలను స్మరించుకొని వాటిని జవజీవంతంగా జేయటానికి కృషిజేయాలి దీనికు సంఘం ముందు ఈ యూనియన్ ప్రతిపాదించిన నివేదికలో మన సమస్యలను శాస్త్రీయంగాను, నిర్మాణాత్మకంగాను వివరించింది. మన కోర్కెలను సాధించుటకు సత్యాలు దైర్యవంతులై నువంటటితమైన జాతీయ తంతితపాలా ఉద్యోగుల సమాఖ్య నాయకత్వం క్రింద ఐక్యమై అవకాశవాదుల తప్పుడు ప్రచారాలను త్రిప్పికొట్టి తంతి తపాలా శాఖపైన పట్టిడి తీసికొనిరావడానికి ఐక్యపోరాటం జరుపవలసిన తరుణం ఇది.

రాష్ట్ర జ్యాపితంగా తంతితపాలా ఉద్యోగులు ఈ బాధ్యతను శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహంగారి వారసులు, మన నేతలు జరిపి, విధ్వంసకర శక్తులనుండి సంఘాన్ని కాపాడి సభ్యుల శ్రేయస్సుకు దోహదం చేయవలసిందిగా కోరుతున్నాను

UNION PUBLIC SERVICE COMMISSION

National Defence Academy Examination, December 1973

The Union Public Service Commission have decided to hold re examination E glish paper for all candidates who were admitted to the National Defence Academy Exmination December 1973 at Cuttack Centre The re-examina on will commence at 10-00 A M on 19th February 1974 I tim t on to each candidate to take the -examination t the Cuttack Centre (Orissa School f E g ee ing C ttack) has been sent by registered letter Any candidate who has not received intimatio of re-examin tion should get in touch with the Secretary Union Public Service Commission New Delh -110011 immediately davp 560(45)/73.



వేడి విడుదల!

విజయవాడ-అప్సర(AC)లో

INVASION OF ASTRO-MONSTER (Scope & Colour)

పరలోక భేతాళ రాక్షసులు

(స్కోప్ & కలర్)

A పెద్దలకు మాత్రమే. —అమలమ





నేటిరాత్రి (25-1-74) 9 గం. లకు వివిధభారతిలో 'జీవిత రంగము' ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

ది కాలాంధ్ర నిర్మాణ సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామకోటి, ముద్రణ: స్వతంత్ర అర్ట్ ప్రింటర్స్, విజయవాడ. 520004 R. No. 1138/57